

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 14 జనవరి 2024 పేజీలు : 04


# 16న ప్రధాన మంత్రి నాసిన్ కంపెనీ పర్యటన

**- ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ జవహర్‌రెడ్డి**



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఎస్

**గోరంట్ల,జనవరి 13,(ప్రభాతవార్త):**

మండలం పరిధిలో పాలసముద్రం గ్రామంలో ప్రతిష్టాత్మకంగ నిర్మస్తున్న నాసిన్‌లో నూతన భవన సముధాయాన్ని ప్రారంభించడానికి ఈ నెల 16న ప్రధాన మంత్రి నరేంద్రమోడి విచ్చేయుచున్న సందర్భంగా ఇందుకు సంభందించిన ఏర్పాట్లపై శనివారం విజయవాడ సిఎస్ క్యాంప్ కార్యలయం ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులతో సమిక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు పటిష్టమైన భద్రత చర్యలతో పాటు పర్యటన విజయవంతానికి కట్టదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సంభందిత శాఖ అధికారులకు అదేశించారు.తాత్కాలికంగా కరారు అయిన ప్రొగ్రామ్ ప్రకారం ఈ నెల 16న మధ్యహ్నం ప్రధాని పాలసముద్రం గ్రామం చేరుకోని స్థానిక నాసిన్ కంపెనీలో కార్యక్రమాల్లో పాల్గొని పితప ఆదే రోజు సాయంత్రం తిరిగి పయానమవుతున్నారని తెలిపారు.కావున ఏర్పాట్లలో ఏలాంటి పోరపాట్లకు అస్కారం లేని వవిధంగా పటిష్టమై బంధోబస్తు ఏర్పాటు చేయాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పిలకు సిఎస్ అదేశించారు.అదేవిదంగా వర్చువల్‌గా పాల్గొన్న రాష్ట డిజిపి రాజేద్రనాథ్‌రెడ్డికి ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదాట్టమైన భద్రత చేపట్టాలని తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా రాష్ట గవర్నర్ మరియు రాష్ట ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే అవకాశం ఉన్నందున వారికి కూడా తగిన పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ అధికారులు ఆదేశించారు.ముఖ్యంగా ప్రధాని పర్యటనకు సంభందిత భద్రత రవాణా వసతి వైద్యసేవలు వంటివి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా ఆయ శాఖ అధికారులను అదేశించారు.అదేవిధంగా ప్రధాని పర్యటనకు సంబంధించిన దూరధర్శన్, ఆకశావాణి సహ ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించేందుకు సమచార శాఖ అవసరమైన చర్యలు తీసుకొవాలని ఆదేశించారు.అదేశింధగా వైధ్య ఆరోగ్య శాఖ తరుపున అన్ని రకాల అత్యవసర వైధ్య సౌకర్యలు,వైధ్య బృందాలను సరిపడిన మందులను అందు బాటులో ఉంచాలని సిఎసన జవహర్‌రెడ్డి ఆదేశించారు.అంతేకాక సమీపంలో గల శ్రీ సత్య సాయి అసుపత్రిని అత్యవసర వైధ్య సేవలకై నోడలు అసుపత్రిగా సిద్ధంచేసి ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి జిల్లా యంత్రాంగం తరుపున పాసులు జారి చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్,ఎస్పిని సిఎస్ ఆధేశించారు.అదేవిధంగా ప్రధాన మంత్రి పర్యటన సంబంధించిన పలు ఏర్పాట్లపై వివిధ శాఖ అధికారులతో సిఎస్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వచ్చువల్‌గా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు,ఎస్పి మాధవ రెడ్డి, డైరెక్టర్ ప్రోటోకాల్ బాల సుబ్రమణ్యంరెడ్డి,డిఎంఈ.డాక్టర్ నరసింహా,ఐఎన్‌డిపిఆర్ జేడి టి.కస్తూరి,డైరెక్టర్ ఆప్ సర్వీస్ డి.మురళి,సిఐ సుబ్బా రాయుడు, తహశీల్దార్ రంగ నాయకులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక సమతా సంకల్పంలో జన్‌భాగిదరి నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 13 ప్రభాతవార్త**

సామాజిక సమతా సంకల్పంలో భాగంగా జన్‌భాగిదరి కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సామాజిక సమతా సంకల్పంలో భాగంగా జిల్లాలో జన్‌భాగిదరి కార క్రమాలు నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19 నుండి రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదాన్‌లో 125 అడుగల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 9 నుండి 19వతేదీ వరకు జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 9నుండి ఇప్పటి వరకు జిల్లాలోని 663 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సిటిజెన్ల రిజిస్ట్రేషన్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయడం, సోషల్ అవేర్నెస్ క్యాంపులు మరియు ఫ్లెక్సీ బోర్డుపై సంతకాలు చేయడం లాంటి కార క్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెల 17 నుండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను సుందరీకరణ మరియు పూలమాలలు వేయడం చేయాలన్నారు. ఈ నెల 18వతేదీన అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మానవహారాలు ఏర్పాటు చేయాలని, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో మారథాన్ రక్తదాన శిబిరాలు, జిల్లా స్థాయి ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, కలెక్టర్లను రెవెన్యూ భవనంలో జిల్లా సమావేశం నిర్వహించారు. 19న 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారని, ఈ కార్యక్రమాన్ని అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో నిర్వహించాలన్నారు. ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార యక్రమానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక సమతా సంకల్పంలో భగంగా జన్‌భాగిదరి కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు పకడ్బంధీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి పర్యటన సక్సెస్‌తో కొత్త జోష్

**❖ ఏకతాటిపై వైసిపి నాయకులు ❖ అప్రమత్తమవుతున్న టిడిపి**



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**హిందూపురం, జనవరి 13 ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హిందూపురం నియోజకవర్గంలో నిరవధికంగా ఆరు రోజుల పాటు జరిపిన పంచాయతీ సమీక్ష సదస్సులు సక్సెస్ కావడంతో వైసిపి క్యాడర్‌లో కొత్త జోష్ కనిపిస్తోంది. పార్టీ రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ బాధ్యతలు నిర్వహిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం తరహాలోనే హిందూపురం స్థానంపై స్పెషల్ గేమ్ ప్లాన్ అమలు చేస్తున్నారని అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు మంత్రిగా బాధ్యతలు, మరోవైపు పార్టీ రాయలసీమ వ్యవహారాలు, ప్రస్తుతం ఆయా స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక, కొన్ని చోట్ల టికెట్లు దక్కని నాయకుల తిరుగుబాటు, బుజ్జగింపులు, తదితర ఎన్నో వ్యవహారాలు చక్కబెడుతూ హిందూపురం నియోజకవర్గంలోని పల్లె పల్లెకు వెళ్లి ఎంతో ఓపికగా సమీక్షలు చేయడం చూసిన పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆశ్చర్యం, ఆనందం వ్యక్తమవుతోంది. సుమారు 74 ఏళ్ల వయసులో వున్న పెద్దాయన మన ప్రాంతంలో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తుంటే మనం కూడా అంకితభావంతో ఎందుకు పని చేయకూడదని చర్చ క్యాడర్‌లో ప్రారంభమైంది. 2014, 2019 ఎన్నికల్లో టిడిపి కేవలం 16 వేల పై చిలుకు ఓట్లతో మాత్రమే గెలిచిందని, అంటే సరాసరి 8 నుండి 9 వేల ఓట్లు అధికంగా తెచ్చుకుని వుంటే బాలకృష్ణ ఓడిపోయి వుండేవాడని వారు గుర్తు చేస్తున్నారు. గత ఆ రెండు ఎన్నికల్లో పార్టీలో కుమ్ములాటల వల్ల అభ్యర్థులకు వ్యతిరేకంగా కొందరు పనిచేయడంతోనే టిడిపి గెలిచిందని కూడా పేర్కొంటున్నారు. పెద్దిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ప్రస్తుతం హిందూపురం వైసిపి నాయకులందరూ ఏకతాటిపైకి వచ్చినట్లు కనిపిస్తున్నారు. ఇదే ఐక్యత కొనసాగితే ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ జయకేతనం ఎగురవేయడం సాధ్యమేనని ధీమా వ్యక్తమవుతోంది. ఇదిలా వుండగా హిందూపురం అసెంబ్లీ స్థానం కైవశం చేసుకునేందుకు పెద్దిరెడ్డి పెద్దఎత్తున రంగంలోకి దిగడంతో తెలుగుదేశం పార్టీ పూర్తిగా అప్రమత్తమైంది. పార్టీ క్యాడర్ వైసిపిలోకి జంప్ కాకుండా కాపాడుకోవడం తమ సంప్రదాయ ఓటు బ్యాంకు వైసిపి వైపు వెళ్లకుండా రక్షించుకోవడంపై టిడిపి ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. ప్రధానంగా కురుబ, బోయ కులాలకు చెందిన అభ్యర్థులను వైసిపి రంగంలోకి దింపి ప్రతిపక్ష పార్టీకి గట్టి సవాల్ విసిరింది. ప్రస్తుత ఎన్నికల్లో ఆయా కులాల ప్రాబల్యమే పార్టీల గెలుపోటములను శాసించనున్నాయి.

# ఈసారి హిందూపురం మాదే

**- ప్రజలు వైసిపిని విశ్వసిస్తున్నారు**
**- అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటేయండి**
**- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



మంత్రికి ఆపిల్ గజమాలతో స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు

**చిలమత్తూరు, జనవరి 13 ప్రభాతవార్త**

ఈ సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం శాసనసభస్థానం వైసిపి అభ్యర్థి దీపిక గెలుపుతో తమదేనని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం విస్తృత పర్యటనలో భాగంగా తొలుత మొరసలపల్లి, పలగలపల్లి, సోమఘట్టలో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. మంత్రి చిలమత్తూరలోకి రాగానే భారీ ఫ్లెక్సీలు, ఈలలు, గజమాలలతో బాణసంచా పేల్చి ఘనంగా అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మహిళలకు అవకాశాలు కల్పించడంలో ఏనాడైనా టిడిపి ముందంజలో వుందా తమ అధినేత పురం అసెంబ్లీ పురం అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలను బిసి మహిళలకు కేటాయించడం గొప్ప విషయమన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో వున్న దీపికను, ఎంపి అభ్యర్థిగా వున్న శాంతమ్మకు ప్రజలు ఓట్లు వేసి అఖండ విజయాన్ని అందించాలన్నారు. తద్వారా పురం అభివృద్ధి రూపురేఖలు మార్పు చేసేందుకు వీలమవుతుందన్నారు. చంద్రబాబు మాటలను ఏపి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్‌పిచైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఏపి ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, పురం వైసిపి ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, పురం ఎంపి అభ్యర్థి శాంతమ్మ, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, వైసిపి మహిళా నాయకురాలు మధుమతి, వేణురెడ్డి, ప్రశాంత్‌గౌడ్, జెడ్‌పిటిసి అనూష, ఎంపిపి పురుషోత్తంరెడ్డి, సర్పంచు సంధ్య, నాగరాజుయాదవ్, లక్ష్మినారాయణయాదవ్, చల్లాపల్లి బాబురెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వెంకటరెడ్డి, శ్రీరామరెడ్డి, ఆర్‌కె ఖలీల్, సురేష్, హరి, షబ్బీర్, మొరసలపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి పురుషోత్తంరెడ్డి

# సంక్షేమ పథకాలు చూసి ఓటెయ్యండి



గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**రొద్దం, జనవరి 13 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం పార్టీ ప్రతి పక్ష హోదా కూడా లేకుండాపోతుందని వచ్చే ఎన్నికల్లో జగనన్న ప్రవేశ పె ట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు మరొకసారి జగన్‌మోహన్‌రెడ్డిని సిఎంగా చేస్తారన్నారు. వైనాట్ 175ని సాధిస్తామని మంత్రి ఉషాశ్రీ చరణ్ ధీమా వ్యక్తంచేశారు. మండల పరిధి లోని దొడగట్ట, వైటిరెడ్డిపల్లి, రంగాపురం, బిఆర్‌కొట్టాల, రెడ్డిపల్లి, గోనిమేకలపల్లి, పెద్దగువ్వలపల్లి, చిన్నగువ్వలపల్లి, ఆర్.కొట్టాల, ఆర్.మరువపల్లి, పెద్దకోడిపల్లి, పాపర్లపల్లి గ్రామాల్లో మంత్రి ఉషాశ్రీ చరణ్ సుడిగాలిపర్యటన చేశారు. గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలు, ప్రజలు పూల వర్షం కురిపించారు. ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ, వృద్ధులకు రూ.3వేల పెన్షన్, ఇంటింటికీ వాలెంటీర్లు వెళ్లి 1వ తేదిన పెన్షన్ అందిస్తున్నారని, ఇంటి వద్దకే ప్రజా పంపిణీ బియ్యం ప్రతి పంచాయితీలోనూ గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి వారికి మంచి పథకాలు అందిస్తున్నామని వాలెంటీర్ల ద్వారా అన్ని సౌకర్యాలను కల్పించి ప్రజలకు వెన్నుధన్నుగా ఉన్నామన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుంటే ప్రతిపక్షంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడటం సరికాదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, జగన్న ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా, కుల మతాలకు ప్రాంతాలకు బేదాలు లేకుండా న్యాయం చేశారని, అందుకోసం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఓటు వేసి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. రాష్ట్రంలో శాంతియుత పరిపాలన నడుస్తోందని అవినీతి అక్రమ సంపాదన అంతా గత ప్రభుత్వంలో ఉండేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్నారని, తిరిగి వైసీపీ గెలుపుకోసం కృషి చేస్తే రాబోయేది రాజన్న రాజ్యం వస్తుందని తెలియజేసింది. ప్రజలను, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసింది. గ్రామాల్లో అడుగడుగునా మహిళలు పసుపు కుంకుమను అందిస్తూ మంత్రి వెంట నడిచారు. ఇదే విధంగా ఎమ్మెల్యే అయిన తర్వాత మీకు వెన్నుదన్నుగా ఉంటానని మంత్రి తెలిపారు. గోనిమేకలపల్లిలో యువ నాయకుడు వినయ్ కుమార్‌రెడ్డి కార్యకర్తలకు, అభిమానులకు ఆయన ఇంటిలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ అక్కులప్ప, కన్వీనర్ తిమ్మయ్య, ఎంపిటిసి చంద్రశేఖర్, మార్కెట్‌యార్డు చైర్మన్ కలిపి శ్రీనివాసులు, మండల నాయకులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు హారతులు ఇస్తున్న రెడ్డిపల్లి గ్రామ మహిళలు

# రాజకీయంగా ఎదుర్కొనలేకే నాపై వ్యక్తిగత విమర్శలు

**- సొంత నిధులతో ప్రజలకు సేవ చేస్తున్నాం.. - తోక పార్టీ నేతగా మారిన రామకృష్ణ నన్ను విమర్శించడమా..**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం సిటీ, జనవరి 13 ప్రభాతవార్త**

రాజకీయంగా తనను ఎదుర్కోవడం చేతకాక వ్యక్తిగత విమర్శలకు టీడీపీ నేతలు దిగజారుతున్నారన్ని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. నగరంలోని ఆర్ అండ్‌బి అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25ఏళ్లుగా పరిటాల కుటుంబానికి ప్రజలు ఓట్లు వేస్తున్నారని, మంత్రిగా కూడా పరిటాల కుటుంబం పనిచేశారని, అయినా ఏనాడూ కూడా ప్రజా సమస్యల గురించి వాటి పరిష్కారం గురించి పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నా వాటి పరిష్కారానికి పరిటాల కుటుంబం ప్రయత్నించలేదన్నారు. ఆత్మకూరు మండల వాసిగా రాప్తాడు ఎమ్మెల్యేగా ఆయా మండలాల నీటి సమస్యకు శాశ్విత పరిష్కారం చూపేందుకు రూ.95 కోట్లతో ప్రత్యేకంగా తుంగభద్ర జలాలు తీసుకొచ్చి ప్రతి ఇంటికీ తాగునీటిని అందించే దిశగా శరవేగంగా పనులు జరుగుతుండటంతో ఓర్వలేని ప్రతిపక్షాలు అభివృద్దిని పక్కదారి పట్టించేలా తమపై వ్యక్తిగత ఆరోపణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో చంద్రబాబునాయుడు రూ.2వేల కోట్లు ప్రకాష్‌రెడ్డి కుటుంబం ఆస్తులు సంపాదించారని ఆరోపించారని, రూ.50 కోట్లు ఇస్తే చాలు తన ఆస్తులన్నీ వారికే రాసిస్తానని బహిరంగ సవాల్ విసిరినా ఆ పార్టీ నేతలకు సవాల్ స్వీకరించే దమ్ము లేకుండా పోయిందన్నారు. అదే విధంగా మంత్రిగా ఉండి కూడా నియోజకవర్గంలోని పేదలకు ఇల్లు ఇవ్వలేక పోయిందని, తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మందికి ఇల్లు మంజూరు చేయించానన్నారు. ఇళ్ల మంజూరుతోపాటు ఇళ్ల నిర్మాణానికి సైతం తాను కృషి చేస్తూ అవసరమైన లేబర్ కోసం లోటస్ అనే వ్యక్తికి రూ.55 కోట్లు అడ్వాన్స్ చెల్లించానన్నారు. అయితే అతను పనులు చేయకుండా, పనులుచేసిన వారికి డబ్బులు ఇవ్వకుండా పారిపోతే అతను తీసుకున్న డబ్బులు వసూలు కోసం ప్రయత్నిస్తుంటే అతనిని తాము డబ్బులు డిమాండ్ చేస్తున్నామని ప్రచారం చేస్తుండటం సిగ్గు చేటు అన్నారు. ప్రజల డబ్బులు ఎత్తుకెళ్లిన చీటర్‌కు మీరు మద్దతుగా నిలుస్తారా అని టిడిపి నేతలను ఆయన ప్రశ్నించారు. అదే విధంగా సిపిఐ రామకృష్ణ కూడా అలాంటి వ్యక్తికి మద్దతుగా మాట్లాడుతున్నారని, తోక పార్టీ నేతగా చలామని అవుతున్న నీకు నన్ను ప్రశ్నించే స్థాయి ఉందా అన్నారు. గతంలో తాను కాంట్రాక్టర్‌గా ఉన్నప్పుడు తనతో చందాలు తీసుకున్న వ్యక్తి నీవు అని అలాంటి నీవా నా వ్యక్తిత్వాన్ని ప్రశ్నించేది అని అన్నారు. రాప్తాడు ప్రజలకు పరిటాల కుటుంబం ఏమీ చేయలేదు కాబట్టే ధర్మవరంకు పారిపోయారని ప్రజలకు సేవ చేసి ఉంటే పక్కనియోజకవర్గానికి పారిపోయే పరిస్థితి ఏముందని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయాలన్న తపనతోనే తాము పని చేస్తున్నామని, అందులో భాగగానే సొంత డబ్బుతో అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల రుణం తీర్చుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో అనంతపురం రూరల్ జడ్పిటిసి జూటూరు చంద్రతోపాటు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణంలో సర్వర్ జహర్ మాయమాటలు చెప్పి మోసం చేశారు

**- అనంతపురం డిఎస్పీకి ఫిర్యాదు చేసిన వీర నారాయణరెడ్డి**

**అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు ప్రాంతంలో జగనన్న కాలనీలో నిర్మాణానికి సంబంధించి బెంగాల్‌కు చెందిన లోటస్ ఎంటర్ ప్రైజెస్ అను కంపెనీకి చెందిన సర్వర్ జహర్ తండ్రి అజీజ్ ఉల్ హక్ తమతో 55,79,000 రూపాయలు మాయ మాటలతో బ్యాంక్ అకౌంట్ చేయించుకున్నాడని ఈ విషయంలో వారిపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని రామగిరి మండలం కలికివాండ్లపల్లికి చెందిన వీరనారాయణరెడ్డి శనివారం అనంతపురం రూరల్ డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. వీర నారాయణ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి..

శాశ్విఎంటర్‌ప్రైజర్స్ కంపెనీని గత 2 సంవత్సరాలుగా నడుపుతున్నాము. ప్రభుత్వం ద్వారా కాంట్రాక్ట్ తీసుకుని ఇళ్లను నిర్మిస్తుంటామని, అదే విధంగా గత సంవత్సరం 2023లో జులై నెలలో రాప్తాడు గ్రామంలో పండమేటి వెంకటరమణస్వామి గుడి పక్కన ఉన్న జగనన్న కాలనీలో మాకు 123 ఇళ్ల నిర్మాణం కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా కాంట్రాక్ట్ తీసుకున్నామన్నారు. అలాగే అనంతపురం నగరానికి

మిగతా 2 లో...

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 13 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో భోగ భాగ్యాలతో సిరి సంపదలతో తులతూగుతూ వుండాలని, భోగి, సంక్రాంతి, కనుమను ఆనందంగా జరుపుకోవాలన్నారు. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారని ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో రెండవ రోజు పొంగలి, పిండివంటలతో పితృదేవతలు, దేవుళ్ల పూజలతో, మూడవ రోజు గోపూజలతో మూడు రోజుల పాటు పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుందన్నారు. ప్రజలంతా భోగి, మకరసంక్రాంతి, కనుమ పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలి

**- మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న రాజకీయాలు మానుకోవాలి**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో**

విశాలాంధ్ర-శింగనమల అనంతపురం నగరం లలిత కళాపరిషత్‌లో భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ జిల్లా జనరల్ బాడీ సమావేశం శనివారం సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి నరేంద్రమోదీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తోందని, హిందూ ముస్లింల మధ్య వర్గాలుగా విభజించి మతాల చిచ్చు రేపుతోందన్నారు. ఎదిరించి మాట్లాడిన వారిని వ్యతిరేకులని, బ్లాక్ మెయిల్ చేస్తూ వారి మీద కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని మండి పడ్డారు. ఈ విధంగా జరుగుతుంటే మనము ప్రజాస్వామ్యంలో ఉన్నామా..? లేక నియంత పాలనలో ఉన్నామా..? అని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఆర్ఎస్ఎస్ సంఘపరివార్ శక్తులు అధికారాన్ని చూసి రెచ్చిపోతున్నాయని, కులాల ఉచ్చులో మునిగిపోయాయన్నారు. కేంద్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఒంటెద్దు పోకడ ప్రదర్శిస్తుందని వాపోయారు. కేంద్రంలో ఆర్థిక మాంద్యం అతలాకుతలం అవుతుంటే నరేంద్రమోదీ బడా బాబులకు కొమ్ము కాస్తూ బ్యాంకు రుణాలు లక్షల కోట్లు ఎగ్గొట్టిన వారిని విమానాల్లో తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి

మిగతా 2 లో...

04ATP13_04ATP13.qxd 13-01-2024 PM 11:04 Page 1



# ఆరోగ్యానికి చిరుధాన్యాలు శ్రేష్టం

**- అనంత సమృద్ధి మిల్లెట్స్ సేల్స్‌ను ప్రారంభించిన రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ జె.మురళీకృష్ణ**



అనంత సమృద్ధి మిల్లెట్స్ సేల్స్‌ను ప్రారంభిస్తున్న సీఈఓ జె.మురళీకృష్ణ

**అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో**

చిరుధాన్యాలు, పప్పు దినుసులు ఆరోగ్యసంరక్షణకు అత్యంత శ్రేష్టమని అనంతపురంలోని అనంత సమృద్ధి మిల్లెట్స్ ఉత్పత్తి సంస్థ రైతు నేస్తం ఫుడ్‌ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ మురళీకృష్ణ పేర్కొన్నారు. రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా అనంత సమృద్ధి పేరుతో చేస్తున్న చిరుధాన్యాల ఉత్పత్తులను విక్రయించడానికి నగరంలోని సాయినగర్ 5వ క్రాస్‌లో అధికారికంగా ఏర్పాటు చేసిన కేఎస్ఎల్ మిల్లెట్స్ సేల్స్ సెంటర్‌ను ఆయన శనివారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలోని రైతులందరూ సమిష్టిగా ఏరాపటు చేసుకున్న రైతు నేస్తం కంపెనీ లిమిటెడ్ ద్వారా అనంత సమృద్ధి పేరుతో చిరుధాన్యాల ఉత్పత్తులను రెడీ టు ఈట్, రెడీ టు కుక్‌గా ప్రజలకు అందిస్తున్నామన్నారు. వీటిలో రాగి స్వీట్ మీల్, రాగి కిచిడి, మల్టీ గ్రైన్ స్వీట్ మీల్, రాగి ఉప్మా, కోల్డ్ ప్రెస్డ్ వేరుశనగ నూనె, జోవర్ మిల్, వేరుశెనగ నువ్వులు చిక్కిలు, వేరుశనగ చిక్కీలు, కొర్రలు, సామలు, రాగులు, సద్దలు, అండు కొర్రల బియ్యం తదితరాలను ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఆదాయం ప్రజలకు ఆరోగ్యం అందించడమే ఈ ఉత్పత్తుల లక్ష్యం అన్నారు. ఇటీవల కాలంలో ప్రజల్లో ఆరోగ్య అవగాహన బాగా పెరిగిందని, ఈ నేపథ్యంలో ఇక్రిశాట్ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం సహాకారంతో, ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ సహాయంతో కూడేరు మండలంలోని ముద్దలాపురంలో అత్యాధునిక ఫ్యాక్టరీలో అత్యంత శుచి, శుభ్రతతో చిరుధాన్యాల ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ వీటిని కొనుగోలు చేసి ఇటు రైతులకు సహాయంగా ఉంటూ, నేటి ఆధునిక యుగంలో ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. రైతు నేస్తం కంపెనీ అందిస్తున్న ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసి రైతులను ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వినియోగదారులు బచ్చల రమాదేవి మొదట ఉత్పత్తిని కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఎల్ సేల్స్ సెంటర్ ప్రొప్రైటర్స్ కె.పురుషోత్తమకుమార్, బచ్చలశైలజ, ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ క్యాంపస్ మేనేజర్ షేక్షావలి, రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ ఉద్యోగి సతీష్ ఈర్ల, కమ్యునికేషన్స్ ఆఫీసర్ రమేష్, సువర్ణ పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల మార్పులు

**- టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవనందరెడ్డి**

**అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో**



మాట్లాడుతున్న టీడీపీ సీనియర్‌నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

చేతగాని ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థు లను మారుస్తున్నారని గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి అన్నారు. అందుకే మొన్న రాయదుర్గం ఎమ్మెల్యేకాపు రామచంద్రారెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లారని అదే విధంగా క్రికెట్ ప్లేయర్ అంబటి రాయుడు జనసేన పార్టీలో చేరినారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అధిక ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఒకే ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్రోల్, డీజిపితోపాటు నిత్యావసర వస్తువుల ధరలు అమాంతరం పెరిగాయన్నారు. టీచర్స్‌కి కూడా వేతనాలు సరిగా ఇవ్వకుండా వారు గతంలో నిరసన తెలిపితే ఎక్కడికక్కడ అరెస్టు చేసారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఎక్కడ పర్యటనకు వచ్చినా ప్రతిపక్ష నాయకులతోపాటు అన్ని పార్టీ నాయకులను హౌస్ అరెస్టు చేయడం దారుణమన్నారు. నాలుగు నెలలుగా జీతాలు లేక సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రోడ్డు కెక్కినా వారితో బలవంతంగా ధర్నా విరమింపచే యడం సిగ్గు చేటు అన్నారు. జీతాలు పెంచాలని అనేక వినూత్న నిరసనలతో ధర్నా చేపట్టిన అంగన్‌వాడీ ఉద్యోగులతో చర్చించి జీతాలు ఇవ్వకుండా ఎస్మా చట్టం ప్రయోగిస్తామని చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాకి దిగిన మున్సిపాల్‌కార్మికుల ను భయపెట్టి ధర్నాని మధ్యలోనే చర్చలు సఫలం అయ్యాయనిచెప్ప డం కరెక్ట్ కాదు అన్నారు. ఇప్పటికే ప్రజలు వైసీపీ పాలనతో విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# సంక్రాంతిని సందడిగా జరుపుకోవాలి

**- వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి**

**- సంక్రాంతి కానుకలు పంపిణీ చేసిన డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య**

**అనంతపురం సిటీ, జనవరి 13 ప్రభాతవార్త**



సంక్రాంతి కానుకలను అందిస్తున్న వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి

సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 13వ డివిజన్ ప్రజలకు డిప్యూటీ మేయర్ వాసంతి సాహి త్య క్యాంపు కార్యాలయంలో బండి శ్రీ కాంత్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి, నగరమేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటంవిజయభాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలంతా కుటుంబంతో పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నసంకల్పం తో సంక్రాంతి కానుక ద్వారా నిత్యావసర వస్తువులను అందించడం అభినందనీయమన్నారు. డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ.. డివిజన్‌ప్రజల కష్ట సుఖాలలో తమకు అండగా నిలుస్తున్నారని పండుగ పూట వారంతా సంతోష:గా ఉండాలని ఈ కానుకలను అందించామన్నారు. కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు అనంత లిఖిత్‌రెడ్డి, నాయకులు లక్ష్మన్న, గోవిందు, యల్లప్ప, సాయిప్రసాద్, సూరి, రంగ, శీన, రేణుక, గురుతోపాటు యువజన విభాగం నాయకులు మారుతి, రాయలసీమ మహా బలిజ సంఘం అధ్యక్షులు మున్నా నగర్ శంకర్, గౌరవాధ్యక్షులు వెంకట రాముడు, కార్పొరేటర్లు కమల్‌భూషణ్, వైసీపీ నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణంలో సర్వర్ జహర్ మాయమాటలు చెప్పి మోసం చేశారు

**మొదటిపేజి తరువాయి...**

సంబంధించిన జగనన్న కాలనీలలో మరో 2వేల ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. కావున మేము ఆ గృహాల నిర్మాణం కొరకు వెస్ట్ బెంగాళ్‌కు చెందిన లోటస్ ఎంటర్ ప్రైజెస్ కంపెనీకి చెందిన సర్వర్ జహన్, అతని తండ్రి అజీజు ఉల్ హాక్ (సెల్ నెంబర్ : 9733130209) వీరిని మాకు పరిచయమైన మిత్రుడు సుజయ్ బిశ్వాస్ వెస్ట్ బెంగాళ్‌కు చెందిన ఇతను మా వద్దకు పిలుచుకుని వచ్చి పరిచయం చేశారు. మేము సర్వర్ జెహాన్‌కు 2023 ఆగస్టు నెలలో ఇల్లు నిర్మాణం కొరకు లేబర్ కాంట్రాక్ట్ ఇచ్చామన్నారు.

ఇల్లు నిర్మాణం కోసం 500 మంది లేబర్స్‌కు గాను ఒక్కొక్కరికి 10000 రూపాయలు చొప్పున అడ్వాన్స్, ఒక్కొక్కరికి ప్రయాణం ఖర్చులకు రూ.1000గాను అడిగారు, అతని ఖర్చులకుగాను 79000 రూపాయలు, మొత్తం మా వద్ద నుంచి 55,79,000 (యాభై ఐదు లక్షల డెబ్బై తొమ్మిది వేలు) రూపాయలను విడతల వారీగా సర్వర్ జహాన్ వారి లోటస్ ఎంటర్ ప్రైజెస్ అకౌంట్ 047205012994, ఐసిఐసిఐ బ్యాంక్ మల్దా బ్రాంచ్‌కు మా అకౌంట్ నెంబర్ 50200074788852 హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుంచి వేశినాము. అయితే సర్వర్ జహాన్ లేబర్‌ని పిలుచుకు రాకుండా పనిచేయకుండా, అతను కూడా రాకుండా మేము ఫోన్ చేసినా స్విచ్చాఫ్ అని వస్తోంది. మాకు సర్వర్ జహాన్ అనంతపురం రూరల్ మండలంలోని కొడిమి జగన్న కాలనీలో లేబర్లతో పనిచేస్తున్నాడని తెలిసి మేము అక్కడికి వ ఎళ్లి అక్కడున్న వారిని విచారించగా అక్కడ 100 మంది లేబర్లలో 91 మందికి సర్వర్జహాన్ కూలీ డబ్బులు సరిగా ఇవ్వనందున వెళ్లిపోయారు అని ప్రస్తుతం అక్కడ ఉన్న కూలీల ద్వారా తెలిసింది.

సర్వర్ జహాన్, అతని తండ్రి అజీజ్ ఉ ల్ హక్ ఇద్దరూ మా వద్ద నుంచి జగనన్న కాలనీలో ఇల్లు నిర్మాణం కొరకు 500 మంది (రాప్తాడు, అనంతపురం నగరానికి సంబంధించిన మరో 2000ఇళ్లు) తీసుకురావడానికి గాను మొత్తం 55,79,000 రూపాయలు తీసుకొని మాకు మాయమాటలు చెప్పి మోసం చేశారు. కావున వారిపై తగు చట్ట పరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాను.

# ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే

**- మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తిటౌన్, జనవరి 13, ప్రభాతవార్త**

ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదేనని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఐటి రంగంలో పని చేస్తున్న ఇంజనీర్లు ప్రొఫెషనల్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, లాయర్లతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. తెలుగు ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఆ అసోసియేషన్ అధ్యక్షుడు తలపనేని పాండు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, 2024లో జరిగే పరిణామాలు టిడిపి వస్తే ఎలాంటి అభివృద్ధి చేయబోతున్నారో పల్లెతో చర్చావేదిక ద్వారా ప్రశ్నించారు. అసోసియేషన్ అధ్యక్షుడు తలపనేని పాండు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, 2024లో జరిగే పరిణామాలు టిడిపి వస్తే ఎలాంటి అభివృద్ధి చేయబోతున్నారో పల్లెతో చర్చావేదిక ద్వారా ప్రశ్నించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరశిస్తూ ఆందోళ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ రోజు దేశవిదేశాల్లో ఐటి రంగంలో ఉన్న ఉన్నతుద్యోగులు రావడానికి వెనుక చంద్రబాబు కృషి ఉందన్నారు. మహిళా విభాగం నాయకురాలు శ్రీదేవి మాట్లాడుతూ, దిశ చట్టం ఉన్న మహిళలకు రక్షణ కరువైందని, టిడిపి అధికారంలోకి వస్తే తీసుకునే చర్యలు ఏమిటని ప్రశ్నించారు. ఆ చట్టాన్ని పకడ్బందీగాఅమలు చేస్తామని పల్లె తెలిపారు. పలువురి ప్రశ్నలకు పల్లె సమాధానం ఇస్తూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ సమగ్రశిక్ష అభియాన్, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో మేధావుల పాత్ర కీలకమని, ఈ అరాచక పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమనా న్నరు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రొఫెషనల్ అసోసియేషన్ సభ్యులు బెంగుళూరు ఐటిలో పని చేస్తున్న ఉద్యోగులు మధుసూధన్, భాను, కిరణ్, కావ్య, డాక్టర్ రాంప్రసాద్, లాయర్లు, శ్రీనివాసులు, ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట**

**కదిరి, జనవరి 13 ప్రభాతవార్త**



శుభాకాంక్షలు తెలుపుతున్న కందికుంట

నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ కదిరి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగరు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం ఒక ప్రటకన విడుదల చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, భోగభాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని బోగి, సంక్రాంతి, క నుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రాంతి అంటారని, ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో రెండోరోజు పొంగలి, పిండి వంటలతో పితృదేవతల దేవుళ్ల పూజలతో మూడవరోజు గోపూజలతో పండుగను మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకుంటారన్నారు. ప్రజలంతా భోగి, మకర, సంక్రాంతి, మకర పండుగలను ఆనందోత్సాహాల నడుమ నిర్వహించుకోవాలని సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలి

**మొదటిపేజి తరువాయి...**

అన్నం పెట్టే రైతన్న పంటలు పండక కాస్తోకూస్తో బ్యాంకుల్లో అప్పులుంటే రైతులను ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువులు నీరు తాగించి బ్యాంకు రుణాలు వసూలు చేసే బ్యాంకు సిబ్బంది లక్షల కోట్లు బ్యాంకు రుణాలు ఎగ్గొట్టుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. మ ఒదటి నుంచి ప్రధానులందరూ కలిసి 55 లక్షల కోట్లు అప్పు చేసింటే నరేంద్ర మోదీ ప్రధాని అయినప్పటి నుంచి 156 లక్షల కోట్లు అప్పు చేశారని, ఈ సొమ్మంతా నరేంద్రమోదీ అనుచరులకు దోచి పెట్టారని, ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసిన ఘనత నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అప్పులు పెరిగి పోవడానికి అభివృద్ధి జరగకపోవడానికి నరేంద్రమోదీ జన్‌లే ముఖ్య కారకులన్నారు. జగన్ అమారవతి లోని తన ప్యాలెస్‌లో కూర్చుని ప్రజాధనాన్ని దిగమింగుతున్నాడని, రాష్ట్ర బిజెపి అద్యక్షులు కేంద్రానికి ఫిర్యాదు చేస్తే మోడీ ఏ మాత్రం చర్యలు తీసుకోలేదన్నారు. నరేంద్రమోదీ అమిత్‌షా, జగన్‌లు ముగ్గురూ మాట్లాడుకుని చంద్రబాబుని జైల్లో పెట్టారన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచేందుకు కమ్యునిస్టులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపి ఓటు అనే ప్రజా ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సిపిఐ సీనియర్ నాయకులు ఎంవి.రమణ, జిల్లా సహాయ కార్యదర్శిలు, పాల్యం నారాయణస్వామి, చిరుతల మల్లికార్జున, నగర కార్యదర్శి శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు, సి.లింగమయ్య, కేశవరెడ్డి, రవీంద్రనాథ్, జాన్సన్, టి.నారాయణస్వామి, డి.పెద్దయ్య, మల్లికార్జున, సంజీవప్ప, రమణ, రాజేష్, సీనియర్ నాయకులు, సూర్యనారాయణరెడ్డి, రంగయ్య, సంతోష్, వివిధ గ్రామాల సిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అయోధ్య అక్షింతలు పంపిణీ

**తనకల్లు, జనవరి 13, ప్రభాతవార్త:**



అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న విశ్వహిందూపరిషత్ సభ్యులు

అయోధ్య శ్రీరామ దేవాలయం నుండి వచ్చిన స్వామివారి అక్షింతలను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటా వెళ్ళి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. శ్రీ సీతారాముల వారి విగ్రహాలను ఊరేగించుకుంటూ అయేద్య అక్షింతలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శీతక శ్రీనాథ్, బాలాజీ, బాగేపల్లి శ్రీనాథ్, రమణ, కిషోర్, అమర్ కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్‌పిటీసి ప్రభావతిని కలిసిన కాపు రామచంద్రారెడ్డి

**- మద్దతుకోసం నాయకులతో కలిసిన కాపు - మండలంలో మారుతున్న రాజకీయ సమీకరణలు**




నాయకులతో మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

**బ్రహ్మసముద్రం జనవరి 13 ప్రభాతవార్త,**

మండలంలో మారుతున్న రాజకీయ సమీకరణలు వైసీపికి డుడ్‌బాయ్ చెప్పిన కాపు రాజకీయ సమీకరణలు బ్రహ్మసముద్రంనుండే మెదలుపెట్టారు కాపురామచంద్రారెడ్డికి కళ్యాణదుర్గం వైసీపి టికేట్ ఇస్తారన్న ప్రచారంతో ము ందుకు సాగాలనుకున్న కాపుకు నిరాశకు గురిచేయడంతో తన సొంత నియోజకవర్గంలో తన ఉనికిని కాపాడుకొని ఇక్కడే రాజకీయంగా ఎదగాలన్న ఉద్దేశంతో రాజకీయ సమీకరణలలో భాగంగా మండల జడ్‌పిటీసి ప్రభావతి స్వగృహంలో సింగల్‌విండో జిల్లా ఏడీసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు, రాష్ట్ర వీరశైవ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి అశోక్‌రెడ్డితో సుమారు రెండుగంటలపాటు రాజకీయ సమీకరణలో భాగంగా వీరితో కలిసి తనవెంటనడవాలని కోరినట్టు సమాచారం తాను ఏపార్టీ టికేట్‌మీద నిలబడ్డా తనవెంట నడవాలని కోరినట్టు సమాచారం.

# స్వామివారికి వెండి గంగాళం సమర్పించిన ఎంజి.రెడ్డి





శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి, ఎంజి.రెడ్డి , శ్రీవారికి వెండి గంగాళం సమర్పిస్తున్న ఎంజి.రెడ్డి

**తనకల్లు, జనవరి 13, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కనసానివారిపల్లికి చెందిన ప్రముఖ పారాశ్రామికవేత్త ఎంజి.రెడ్డి తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామికి 6.7 కిలోల వెండి గంగాళం సమర్పించడం జరిగింది. ఎంజి.రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డితో కలిసి గురువారం శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది. వీరితో పాటు వైసిపి నాయకులు వినోద్‌కుమార్, సమరసింహారెడ్డి, సోమశేఖరరెడ్డి, తదితరులు కూడా శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది.

# తేనేటి విందులో పాల్గొన్న పూల శ్రీనివాసరెడ్డి

**తనకల్లు, జనవరి 13, ప్రభాతవార్త:**



తేనేటి విందులో పాల్గొన్న వైసిపి నాయకులు

మండల పరిధిలోని బిత్తినవారిపల్లికి చెందిన ఎంపిటిసి రమవణమ్మ, ప్రభాకర్‌రెడ్డి తన స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు వైసిపి రాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పూల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు అందరూ కుల, మత, బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఒక తాడుపై నిలబడాలని, సైనికులుగా పనిచేసి రాబోవు ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డిని సియంని చేయాలనీ, కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మక్బుల్ అహ్మద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్రాంతి శుభాకాక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**కదిరి, జనవరి 13 ప్రభాతవార్త**

నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పివిసిద్దారెడ్డి రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి, భోగి, కనుమ శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సంరద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో భోగ, భాగ్యాలతో ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో జీవించాలని కోరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రజా సంక్షేమం కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టే విధంగా దేవుని దీవెనలు ఉండాలనా ఆకంక్షించారు.

ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి



# గొలుసు దొంగల ముఠా అరెస్ట్



స్వాధీనం చేసుకున్న బంగారు గొలుసులను చూపుతున్న డిఎస్‌పి

**పుట్టపర్తిటౌన్, జనవరి 13, ప్రభాతవార్త**

పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో వరుస బంగారు గొలుసుల చోరీలకు పాల్పడుతున్న ముఠాను పుట్టపర్తి అర్బన్ పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం పుట్టపర్తి డిఎస్‌పి వాసుదేవ్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నల్లమాడ మండలం చౌటుకుంటపల్లికి చెందిన మల్లెల వినోద్‌కుమార్, బడవాండ్లపల్లికి చెందిన కుంచపు చంద్రమోహన్, కుటాలపల్లికి చెందిన దుద్దుకుంట కిరణ్‌కుమార్ రెడ్డి అనే నలుగురు యువకులు ముఠాగా ఏర్పడి పుట్టపర్తి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో వరుస చోరీలకు పాల్పడ్డారన్నారు. జూలై 23వ తేది నుండి ఈ నెల 9వ తేది వరకు పలు ప్రాంతాలలోని మహిళల నుండి తాళిబొట్టు, చైన్లు బలవంతంగా గుంజుకొని వెళ్ళారని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు జరిపి నలుగురు ముద్దాయిల నుండి 43.900 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. ముద్దాయిలు వరుస బంగారు గొలుసుల చోరీ చేసి కదిరిలోని కీర్తి పెన్సివ్ కంపెనీతో పాటు కదిరిలోని కోసమట్టం ఫైనాన్స్ కంపెనీ, పుట్పటర్తిలోని కోసమట్టం ఫైనాన్స్ కంపెనీలో బంగారం తాకట్టు పెట్టారన్నారు. నలుగురు నిందితుల నుండి బంగారంతో పాటు నాలుగు సెల్‌ఫోన్‌లు, ఒక ద్విచక్రవాహనంను స్వాధీనం చేసుకున్నామని, గత యేడాది జులై నుండి జరిగిన వరుస చోరీలపై అర్బన్ సిఐ కొండారెడ్డి, ఎస్ఐ వీరేష్, వెంకటరమణలతో కూడిన సిబ్బందిని వివిద కోణాలలో దర్యాప్తు చేసి చోరీలకు పాల్పడిన వారిని అరెస్ట్ చేశామన్నారు. చోరీలకు పాల్పడిన నిందితులు తరచూ ద్విచక్రవాహనాలు మారుస్తూ తప్పించుకు తిరిగారని, చోరీలకు పాల్పడిన వారిని ఫైనాన్స్ వద్దకు తీసుకెళ్ళి అక్కడ తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించడం జరిగిందన్నారు. మొదటి సారిగా చోరీకి గురైన బంగారం ఫైనాన్స్ నందు వలేం వేయడం జరిగిందని, ఆ బంగారాన్ని సైతం విడిపించడానికి ప్రయత్నిస్తామన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న వారు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వెళ్ళే వారు బంగారు నగలను ధరించి వెళ్ళరాదని, డిఎస్‌పి వాసుదేవన్ సూచించారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ సిబ్బందిని డిఎస్‌పి అభినందించారు.



చోరీకి పాల్పడ్డ నిందితులు

03ATP13_03ATP13.qxd 13-01-2024 PM 10:29 Page 1



# బిసిలు అన్ని రంగాల్లో రాణించాలి

-ఘనంగా పూలే ప్రతిభా పురస్కారాలు అందచేత

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 13 ప్రభాతవార్త



ప్రతిభా అవార్డులను అందచేస్తున్న రిటైర్డ్ జడ్జి కిష్టప్ప

బిసిలు అన్ని రంగాల్లో రాణించాలని పలువురు బిసి కులాల నేతలు, పలు ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొన్నారు. శనివారం ఆర్ట్స్ కళాశాలలో బిసి, ఒబిసి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పూలే ప్రతిభా పురస్కారాలు అందజేత కార్యక్రమాన్ని నిర్వహించారు. బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడుగు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్, విజి నాగభూషణం, తదితరుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, రిటైర్డ్ జడ్జి కిష్టప్ప, వైసిపి నేత రమేష్‌గౌడ్, పోరంపల్లి ఆంజనేయులుతో పాటు పలు కుల సంఘాల నేతలు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతతోనే సామాజిక అభివృద్ధి సాధించవచ్చున్నారు. అందుకోసమే మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందచేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 100 మందికిపైగా విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతోందన్నారు. జనాభాలో 50 శాతం పైగా వున్న బిసిలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారన్నారు. రిజర్వేషన్లలో రాజ్యాధికారం లోను అన్యాయం జరుగుతోందన్నారు. అందకే బిసిల అభివృద్ధికి కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అందరిని కలుపుకుని ఉద్యమించడానికి సిద్ధంగా వున్నామని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా సమానత్వం కోసం ఇంకా పోరాటాలు కొనసాగించడం అసమానతలకు అద్దం పడుతోందన్నారు. బిసి కమీషన్ ద్వారా అనేక సూచనలు చేసినా ఇంత వరకు అమలు చేయకపోవడం నేటి రాజకీయ పార్టీలకు బిసిల అభ్యున్నతిపై ఉన్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు. అలాగే ఉద్యోగుల పదోన్నతులలో రిజర్వేషన్ పాటించాలని, క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. బిసి సబ్‌ప్లాన్ నిధులను సక్రమంగా అమలు చేయాలన్నారు. బిసిల సమస్యలపై జరగబోయే ఉద్యమాల్లో బడుగు బలహీనవర్గాల ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సమగ్ర కులగణన కోసం ఉద్యమిస్తామని కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్య క్రమంలో శివప్రసాద్, పాండురంగయ్య, పుట్టా శ్రీధర్, గోవందు, బలరాముదు, నారాయణ, జిల్లాలోని బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# నిత్యసురభి సేవలు స్ఫూర్తిదాయకం




నిత్యావసరసరుకులు అందచేస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 13 ప్రభాతవార్త

నిత్యసురభి సేవలు స్ఫూర్తిదాయకమని, అభినందనీయమని అడిషనల్ ఎస్‌పి మల్లికార్జునవర్మ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిత్యసురభి చారి టబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం నిర్వాహకులైన ఇంజనీరింగ్ దంపతులు పురుషోత్త మురళీకృష్ణ, నిర్మలమురళి ఆధ్వర్యంలో ప్రజలకు సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్‌పి మల్లికార్జునవర్మ హాజరయ్యారు. ధర్మవరంకు చెందిన వరలక్ష్మి రాముడు సహకారంతో వారి కుమార్తె వసంతలక్ష్మి, అల్లుడు గోపాల్ సహకారంతో సంక్రాంతి పండుగకు నూతన వస్త్రాలు, చీరలు, పంజాబీ డ్రస్సులు వారి షాపు తరుపున అందించారని అలాగే శనివారం ఆదర్శనగర్‌లోని పుట్టినిల్లు ఆశ్రమం వద్ద 21 కుటుంబాలకు మల్లికార్జునవర్మ చేతుల మీదుగా నిత్యావసరసరుకులు, దుస్తులు అందచేశారు. ఈ సందర్భంగా మల్లికార్జునవర్మ మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన దానిలో కొంత ప్రతి ఒక్కరు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నిర్వాహకులు ఇంజనీరింగ్ దంపతులైన పురుషోత్తమ మురళీకృష్ణ, నిర్మల మురళి అడిషనల్ ఎస్‌పి మల్లికార్జునవర్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సౌదామణి, భాగ్యలక్ష్మి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అధునాథన కాంపాక్ట్ ఎస్యూను ప్రత్యేక ధరతో పరిచయం చేసిన కియా



కాంపాక్ట్ ఎస్యూన్యూ సొనెట్

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో

భారతదేశపు అగ్రగామి ప్రీమియం కార్మేకర్‌కియా, దాని అత్యంత ప్రీమియం కాంపాక్ట్ ఎస్యూన్యూ సొనెట్‌ను దేశ వ్యాప్తంగా 7.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక ప్రారంభ ధరతో పరిచయం చేసింది. డిసెంబర్ 2023లో ఆవిష్కరించబడింది. రెండవ అత్యధికంగా అమ్ముడైన ఆవిష్కరణ యొక్క ఈ తాజా పునరావృతం 25 భద్రతా లక్షణాలను కలిగి ఉంది, ఇందులో 10 స్వయం ప్రతిపత్తి ఫీచర్లతో అత్యుత్తమ అదాస్ బలమైన 15 హై-సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. ఈ వాహనం 70కి పైగా కనెక్ట్ చేయబడిన కార్ ఫీచర్లను కలిగి ఉంది. ఈ సందర్భంగా కియా ఇండియా చీఫ్ సేల్స్ అండ్ బిజినెస్ స్ట్రాటజీ ఆఫీసర్‌మిస్టర్. మ్యూంగ్ సిక్ సోహ్న్ మాట్లాడుతూ.. మేము మరోసారి కాంపాక్ట్ ఎస్యూ సెగ్మెంట్‌ను కొత్త సోనెట్‌ను పరిచయం చేయడం ద్వారా ప్రీమియమ్ చేస్తున్నాము. పాత సోనెట్ అంతరాయం కలిగించింది. సెగ్మెంట్ దాని అసాధారణమైన డిజైన్, సాంకేతిక నైపుణ్యంతో, కొత్త సొనెట్‌తో, మేము ఆ విజయవంతమైన ప్రతిపాదనను చాలా ఎక్కువగా తీసుకుటున్నాము. మేము తక్కువ నిర్వహణ, అత్యాధునిక అదాస్ సాంకేతికతతో అగ్రశేణి భద్రతా ప్రతిపాదన వెనుక డబ్బు కోసం గణనీయమైన విలువ ప్రతిపాదనను జోడిస్తున్నాము.

# సంక్రాంతి ప్రతి ఇంట సిరులు నింపాలి

సోమలదొడ్డి పంచాయితీ కార్యదర్శి మహేశ్వరరెడ్డి

అనంతపురం రూరల్,జనవరి13ప్రభాతవార్త:



మహేశ్వరరెడ్డి

సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట ఆనందం నింపాలని సోమలదొడ్డి, తాటిచెర్ల గ్రామాల పంచాయితీ కార్యదర్శి మహేశ్వరరెడ్డితెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు గ్రామాల్లోనిప్రజలకు, మండలంలో నివివిధశాఖ అధికారులలకు, సిబ్బందికి, సచివాలయా ఉద్యోగులు,వలంటర్లీలు, కార్మికుల అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరి సంపదలతో పాటు ఆనంద హరివిల్లు వెదజల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లా డుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబద్కేర్ చేతుల మీదుగా 1943వ సంవత్సరంలో ఏర్పాటు చేయ బడినటువంటి ఈసంఘ క్యాలెండర్ ఆవిష్కరణ నా చేతుల మీద జరగడం ఆనందదాయకం అన్నారు. అంతేకాకుండా సంఘకార్యక్రమాలు కేవలం ఉద్యో గులకు మాత్రమే కాకుండా యస్‌సి, యస్‌టి వర్గాల అభ్యున్నతికి పాటు పడుతున్నందుకు అలాగే రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కటిక జయరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల పాల్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి తుంపెర రాజారమేష్, జిల్లా ప్రధాన సలహాదారు గంధం ప్రకాష్‌బాబు, ఈసీ మెంబర్లు జవాజి శాంతిముని, జూటూరి గంగాధర్, ఓంకార్, శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# ఈడిగల అభివృద్ధికి పాటుపడుతాం

- పార్లమెంట్ ఈడిగ సాధికార కమిటీ ఉపాద్యాక్షులుగా గాదిలింగప్పగౌడ్




గాదిలింగప్పగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పామిడి, జనవరి 13 ప్రభాతవార్త

ఈడిగల అభివృద్ధికి పాటుపడుతామని అనంతపురం పార్లమెంట్ ఈడిగ సాధికార కమిటీ ఉపాద్యాక్షులుగా గాదిలింగప్పగౌడ్ పేర్కొన్నారు. పామిడి పట్టణానికి చెందిన గాదిలింగప్పగౌడ్ అనంతపురం పార్లమెంట్ ఈడిగ సాధికార కమిటీ ఉపాద్యాక్షులుగా ఎన్నికయ్యారు. అనంతపురం టిడిపి కార్యా లయం నందు ఆపార్టీ పార్లమెంట్ అద్యక్షులు కాలువ శ్రీనిసులు, రాష్ట్ర ఈడిగ సాధికార కమిటీ అద్యక్షులు అమర్‌నాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈడిగల సమావేశంలో ఈడిగ సాధికార కమిటీ పార్లమెంట్ అద్యక్షులుగా గొల్లపల్లి నాగరాజుగౌడ్, ఉపాద్యక్షులుగా గాదిలింగప్పగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా గాదిలింగప్పగౌడ్ మాట్లాడుతూ టిడిపితోనే బిసిల అభ్యున్నతి సాధ్యం అన్నారు. ఈడిగలను ఏకతాటిపైకి తీసుకొచ్చి వారిలో రాజకీయ చైతన్యం తీసుకొస్తామని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపుకు పాటుపడుతామన్నారు. నన్ను పార్లమెంట్ ఈడిగ సాధికార కమిటీ జిల్లా ఉపాద్యక్షులుగా ఎన్నిక చేసిన టిడిపి పార్లమెంట్ అద్యక్షులు కాలువ శ్రీనిసులు, రాష్ట్ర ఈడిగ సాధికార కమిటీ అద్యక్షులు అమర్‌నాథ్‌గౌడ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూన్నానని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈడిగల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తామని వెల్లడించారు. టిడిపి క్రియాశీలక కార్యకర్తగా అపార అనుభవం ఉన్నటువంటి గాదిలింగప్పగౌడ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోరించాలంటూ ఈడిగ కులస్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో శింగనమల, గుంతకల్లు ఐటిడిపి అద్యక్షులు ప్రవీణ్‌కుమార్‌గౌడ్, నరేష్‌గౌడ్, నరశింహులుగౌడ్, ధనుగౌడ్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండ వైఎస్సార్ బీమా

అనంతపురం రూరల్, జనవరి13ప్రభాతవార్త:



మృతుడు గడ్డం మహేష్‌బాబు భార్యకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎంతో అండగా జగన్ ప్రభుత్వం తీసుకవచ్చిన వైఎస్సార్ బీమా నిలుస్తుందని అనంత రూరల్ రుద్రంపేట వైకాపా నాయకుడు గ్రామ సర్పంచ్ భర్త ఆదినారాయణ నాయక్ పేర్కొన్నారు.అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామానికి చెందిన గడ్డం మహేష్‌బాబు గుండెపోటుతో మరణించడంతో ఆ మృతుడు కుటుంబానికి ప్రభుత్వం వైఎస్సార్ బీమా వర్తించడంతో దహన సంస్కారాలకు మృతుడు భార్య విశృతకు రూ.10 వేలు ఆర్థిక సహాయంను రుద్రంపేట సర్పంచ్ భర్త ఆదినారాయణ నాయక్,వెల్ఫేర్ అసిస్టెంట్ మంజుభార్గవితో కలసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలందరి వైఎస్సార్ బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తుందనిఒక వెలా ప్రీమియం చెల్లించిన కుటుంబ పెద్ద ఏమైన ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబానికి చెందిన వారికి ప్రభుత్వం వైఎస్సార్ బీమా కింద పరిహారంను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గడ్డం మహేష్‌బాబు గుండెపోటుతో మరణించడంతో మృతుడికి వైఎస్సార్ బీమా వర్తించడంతో దహన సంస్కారాల కోసం తక్షణ సహయ కింద మృతుడు భార్య విశృతకు రూ.10 వేలు అందించడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆపద వేళల్లో బాధిత, మృతుల కుటుంబాలకు వైఎస్సార్ బీమా ఎంతో అండగా నిలుస్తుందన్నారు. కావున గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ పేర్లను బీమా పథకంలో నమోదు చేయించుకోవాలన్నారు.

# ఆనారోగ్యంతో పంచాయితీ కార్మికుడి తండ్రి మృతి

- నివాళులర్పించిన వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, జనవరి13ప్రభాతవార్త



రామాంజి మృతిదేహనికి నివాళ్ళుర్పిస్తున్న వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీ కార్మికుడు రామకృష్ణ తండ్రి రామాంజి ఆనారోగ్యంతో శనివారం మృతిచెందడంతో పంచాయితీ కార్మికుల ద్వారా రామాంజి మృతి చెందిన విషయంను తెలుసుకున్న సర్పంచ్ భర్త,వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్ పంచాయితీ సిబ్బందితో కలసి రామాంజి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆధైర్యపడకండి మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# పేకాట రాయుళ్లు అరెస్టు

శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్‌పి పర్యవేక్షణలో శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఉత్తర్వుల మేరకు మండల పరిధిలోని ఆకులేడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకుని ఐదు మందిని పట్టుకుని వారి నుంచి 17,040 రూపాయలు, నాలుగు మోటారు సైకిళ్ళు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కోర్టుకు ప్రవేశ పెట్టడం జరిగిందని శింగనమల ఎస్‌ఐ చంద్రశేఖర్ తెలిపారు. మండల వ్యాప్తంగా అసాంఘీక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు.

# సమాజ ప్రగతికి శాస్త్రీయ ఆలోచనలు అవసరం

- రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి



ప్రజా సైన్స్ గీతాలు సిడిల ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త

సమాజ ప్రగతికి శాస్త్రీయ ఆలోచనల ఆవశ్యకత ఎంతైనా ఉందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రజా సైన్స్ గీతాలు సిడిల ఆవిష్కరణ కార్యక్రమం రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి చేతులు మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నెలకొన్న వెనుక బాటు తనాన్ని తొలగించి, సమాజ ప్రగతి కోసం శాస్త్రియంగా ఆలోచించే విషయంలో జనవిజ్ఞాన వేదిక ఎప్పుడు ముందుంటుందని ఆయన అన్నారు. ప్రజా సైన్స్ ఉ ద్యమం పేరుతో జన విజ్ఞాన వేదిక గత నలభైయేళ్లుగా కృషి చేస్తుందని, ఇందులో డాక్టర్లు, ఇంజినీర్లు, టీచర్లు వంటి వారు భాగస్వాములుగా ఉండడం అనేది చాలా గర్వించదగ్గ విషయమన్నారు. ప్రజా కవుల చేత వ్రాయించి గాయకుల చేత పాడించిన ప్రజా సైన్స్ పాటలు ప్రజా సైన్స్ ఉద్యమానికి మరింతగా తోడ్పడుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకె భాస్కర్, యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, జెవివి జిల్లా కమిటీ నాయకులు జీలాన్ బాషా, గాంగేనాయక్, నగర కమిటీ నాయకులు రామిరెడ్డి, వీరారాజు, సాకె లక్ష్మీనారాయణ, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయలు సంక్రాంతిలో భాగం

- బిజెపి కనంపల్లి చిరంజీవిరెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 13 ప్రభాతవార్త




మహిళలకు బహుమతులు అందిస్తున్న చిరంజీవిరెడ్డి

సంస్కృతి సాంప్రదాయలు అంటే సంక్రాంతి పండుగలో భాగంగా కనిపిస్తాయని బిజెపి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కనం పల్లి చిరంజీవిరెడ్డి పేర్కొన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నగరంలోని హౌసింగ్ బోర్డులో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పాల్గొని పోటీలను ప్రారంభించగా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి పార్లమెంట్ అధ్యక్షులు కనంపల్లి చిరంజీవిరెడ్డి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలను ప్రోత్సహించేలా అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. సంక్రాంతి అంటే రైతులకు, మహిళలకు ఎంతో ప్రత్యేక మైనదన్నారు. కార్యక్రమంలో 100 మందికిపైగా మహిళలు పాల్గొనగా న్యాయ నిర్ణేతలుగా మీ తెలుగమ్మాయి యూ ట్యూబ్ ఛానెల్ మహిత, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అన్నపూర్ణ వ్యవహరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనాథ్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవిరెడ్డి లక్ష్మిదేవి, అసెంబ్లీ కో కన్వీనర్ అంజిబాబు, నాయకులు వీరాంజినేయులు, కుళ్లాయప్ప, ఆశావాది రవికుమార్, సురేష్, మల్లేశ్వరి, మేఘనాథ్, గణేష్, సాగర్, నాగరాజు, ఈశ్వర్ పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదంలో ఆర్టిసి డ్రైవర్ మృతి

- నివాళులు అర్పించిన రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ



నివాళులు అర్పిస్తున్న ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ

అనంతపురం సిటీ, జనవరి 13 ప్రభాతవార్త

కర్నూలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కళ్యాణదుర్గం డిపోకు చెందిన డ్రైవర్ ఆంజినేయులు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ కర్నూలు ఆసుపత్రి మార్చురీకి వెళ్లి మృతుడు డ్రైవర్ ఆంజినేయులుకు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రమాద ఘటనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబీకులను పరామర్శించి తక్షణ సాయంగా రూ.15వేలు ఆర్థిక సాయాన్ని వారి కుటుంబీకులకు అందించారు. మృతదేహాన్ని వారి స్వగ్రామానికి తరలించేందుకు అంబులెన్స్‌ను ఏర్పాటు చేయించారు. అధైర్య పడవద్దని అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆమె వెంట పలువురు ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం, మారణాయుధాలు స్వాధీనం

కదిరి, జనవరి 13 ప్రభాతవార్త



అరెస్టు చేసిన నింధితులను చూపుతున్న సీఐ

కర్ణాటక మద్యంతో పాటు అక్రమ మారణా యుధాలు కలిగి ఉన్న ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.201000 స్వాధీ నం చేసుకున్నట్లు పట్టణ సిఐ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం సిఐ వెల్లడించిన వివ రాల మేరకు కదిరి పట్టణానికి చెందిన షేక్ ఖాజావలి, షేక్ వలీబాషా, పటాన్ ముజాహిద్దీన్‌లు నిత్యం మోటారు సైకిల్‌పై కర్ణాటక మద్యాన్ని తీసుకొచ్చే వారన్నారు. తరలింపు సమయంలో మార్గ మద్యంలో ఎవరైనా ప్రశ్నించినా అడ్డు వచ్చినా వారిని బెదిరించేందుకు లేదా వారిని చంపేందుకు వారి వద్ద ఉంచుకున్న మూడు కత్తులను ఒక గొడ్డలిని స్వాధీనం చేసుకుని 90 ఎంఎల్ కర్ణాటక టెట్రాపాకెట్లు మూడు బాక్సులు, రూ.201000 నగదు, ఒక పల్సర్ మోటార్‌బైకును స్థానిక మదనపల్లిరోడ్డులోని పెట్రోల్ బంక్ వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. వీరిని స్థానిక మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా రిమాండ్‌కు విదించినట్లు సిఐ తెలిపారు.

# జూదరుల అరెస్ట్

యల్లనూరు, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని చింతకాయమంద గ్రామం సమీపంలోని చిత్రావతి ఏటిగట్టు వద్ద జూదమాడుతున్న వారిని శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ధరణిబాబు తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి జూదమాడుతున్న 6 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2550 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులపై జగన్ కపట ప్రేమ

- ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు



మాట్లాడుతున్న ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

ప్రభుత్వ సాంఘీక సంక్షేమ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు మండి పడ్డారు. శనివారం రోజు నీలం రాజశేఖర్‌రెడ్డి భనంలో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు రమణయ్య, కుళ్లాయిస్వామిలతో కలిసి మాట్లాడుతూ..రా ష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ మైనార్టీ లారా నేను రాకముందు ఎలా ఉంది నేను వచ్చాక ఎలా ఉంది ఒక్కసారి నిండు మనసుతో బేరీజు వేసుకోండి నాడు నేడుకు మధ్య తేడాలను చూడండి అంటూ సీఎం నిత్యం పారాయణం చేస్తున్నారన్నారు. కదా నిజమే నాడునేడే బేరీజు వేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పిల్లల వసతి గృహాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం పట్టించుకోలేదన్నారు. విద్యార్థులకు సరిపడా గదులు కానీ మరుగుదొడ్లు లేక అల్లాడుతున్న అటు వైపు రాష్ట్ర ప్రభుత్వం కన్నెత్తి చూడడం లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని హాస్టల్-1 విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్, వెంకట్‌నాయక్, ఆంజినేయులు, వంశీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమా మహేష్, వినోద్ రాజేష్, హరుణ్, రషీద్ పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

- గ్రామ సర్పంచ్ శివశంకర్

అనంతపురం రూరల్,జనవరి13ప్రభాతవార్త:



చిన్నంపల్లిలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీలో గల పురాతన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో 37వ శనివారంను పురస్కరించుకుని భక్తులు స్వామివారికి అభిషేక, అలంకరణ ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వ హించడం జరిగిందని గ్రామ సర్పంచ్ శివశంకర్,దేవాలయ పూజారులు తెలి పారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి దర్శించుకుని స్వామి ఆశీస్సులు అందుకుని తీర్థప్రసాదాలు అందుకోవడం జరిగిందన్నారు.

# రహమత్‌బి కుటుంబానికి అండగా ఉంటాం

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త



రహమత్‌బికి నివాళులు అర్పిస్తున్న దండు శ్రీనివాసులు

మండల పరిధిలోని నిదనవాడ గ్రామానికి చెందిన వజ్రం ఖాసీం భార్య రహమత్‌బి శని వారం అనారోగ్యంతో మృతిచెందింది. విష యం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆమె ఇంటికి వెళ్లి మృతదేహానికి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆయన వెంట టిడిపి బిసి సెల్ నాయకులు బెస్త నారాయణస్వామి, రంగస్వామి, దండు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ప్రతి ఇంట సిరులు నింపాలి

రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,జనవరి13ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట సంతోషం నింపాలనిరుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు, మండలంలోని వివిధశాఖ అధికారులకు, సిబ్బందికి, సచివాలయా ఉద్యోగులు, అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరులతో పాటు ఆనందం,సంతోషాలు వెదజల్లాలని ఆకాక్షించారు.

ఫోటోరైటప్: 13 ఏటిపి రూరల్ 04: కట్టకిందపల్లి సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి ఫైల్ ఫోటోను వాడుకోగలరు.

# ప్రభాకర్ చౌదరితోనే అనంత అభివృద్ధి సాధ్యం

- రజక సాధికారత కమిటీ నాయకులు




రజక సాధికారత కమిటీ నాయకులు

అనంతపురం అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త

మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరితోనే అనంతపురం అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయనను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని రజక సాధికారక కమిటీ నాయకులు పేర్కొన్నారు. శనివారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో రజక సాధికార కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనంతపురం అభివృద్ధి చెందిందంటే గత తెలుగుదేశం ప్రభుత్వంలో వైకుంఠం ప్రభాకర్‌చౌదరి చేసిన అభివృద్ధి అని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం అన్నారు. కార్యక్రమంలో రజక సాధికార సమితి నాయకులు రమేష్‌బాబు, వెంకటేష్, మల్లేష్, శీన, వెంకటరాముడు, ఆది, తదతరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ ప్రతి సంతోషాలు నింపాలి

కట్టకిందపల్లి సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి

అనంతపురం రూరల్,జనవరి13ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట సిరులు,ఆనందం నింపాలని కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ కట్టకిందపల్లి గ్రామంలోనిప్రజలకు, మండలంలోని వివిధశాఖ అధికారులకు, సిబ్బందికి,సచివాలయా ఉద్యోగులు, వలంటర్లీలు, కార్మికుల అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరులతో పాటు ఆనంద హరివిల్లు వెదజల్లాలని ఆమె ఆకాక్షించారు.

# ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు: దిల్‌రాజు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మించిన భారీ చిత్రం గుంటూరుకారం... శ్రీలీల, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటించారు.. భారీ అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈచిత్రం తొలిరోజున రూ.94 కోట్ల వసూళ్లను సాధించి, రికార్డు క్రియేట్ చేసింది.. ఈసందర్భంగా శనివారం మీడియా సమావేశంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడారు.. గుంటూరు కారం.. సినిమా సంక్రాంతికి జనవరి 12న విడుదలైందన్నారు.. మేం ఊహించిన దానికటే గొప్ప స్పందన రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. కలెక్షన్లు చాలా బాగా వచ్చాయన్నారు.. చాలా రోజుల తర్వాత ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఉనన సినిమా రీజనల్ తెలుగు



సినిమా వచ్చిందన్నారు. ప్రేక్షకులు ఎంకరేజ్ చేస్తున్నారని అన్నారు.. కొన్ని చోట్ల మిక్స్ టాక్ వచ్చినప్పటికీ ఈవెనింగ్ షోస్ కంతా ఆ టాక్ అంతా సమసిపోయిందన్నారు. చక్కగా ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే పండుగ సినిమా..కుటుంబంతో వచ్చి మహేష్, త్రివిక్రమ్‌గారి సినిమాను ఎంజాయ్ చేయండి అని అన్నారు. పాటలు, ఫైట్స్ సెంటిమెంట్ సహా అన్ని ఎలిమెంట్స్ ఉన్న ఫెస్టివల్ మూవీ అన్నారు.. అందరూ ఎంటర్‌టైన్‌మెంట్ అవుతారనే గ్యారెంటీ మాది అని అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని అన్నారు. రాత్రి ఒంటిగంట షోస్ మిక్స్ టాక్ వచ్చిందని, నేను క్రాస్ చెక్ చేసుకోవటానికి సుదర్శన్ థియేటర్‌కి వెళ్లి సినిమా చూశానని అన్నారు. మహేష్ బాబుగారి క్యారెక్టర్‌ను బేస్ చేసుకుని చేసిన సినిమా అన్నారు. తల్లీకొడుకు మధ్య ఉండే ఫ్యామిలీ ఎమోషన్ మూవీ కుటుంబం అంతా కలిసి చూసి ఎంజాయ్ చేసే సినిమా అన్నారు. క్లైమాక్స్‌ల వచ్చే ఎమోషన్ చివరలో వచ్చే సాంగ్ ఇలా అన్నింటిని ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. పండుగ తర్వాత సినిమా ఎంత కలెక్ట్ చేసిందనేది తెలుస్తుందన్నారు.. మరో నాలుగు రోజులు పండుగ ఉంటుందని, బాగుండే సినిమాను ఎవరూ ఆపలేరని అన్నారు.. అది చరిత్ర అన్నారు. ఏటా సంక్రాంతికి నిర్మాతల మధ్య చిన్నపాటి వార్స్ అనేవి జరుగుతుంటాయని, ఇది వ్యాపారం.. ఇక్కడ బిజినెస్ చాలెంజెస్ మాత్రమే ఉంటాయని, ఎవరికి ఎవరూ శత్రువులు లేరని అన్నారు.

## కమల్‌హాసన్ పాన్‌ఇండియా ప్రాజెక్టుకు దర్శకులుగా మాస్టర్స్ అన్బరివ్



ఉలగనయగన్ కమల్‌హాసన్, ప్రస్తుతం దిగ్గజ దర్శకుడు మణిరత్నం డైరెక్షన్‌లో మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్ స్టర్ యాక్షనర్ థగ్ లైఫ్ చేస్తున్నారు.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ జరుగుతోంది.. మరోవైపు కమల్‌హాసన్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్టు కెహెచ్237కు సంబంధించిన ఓ క్రేజీ అప్‌డేట్ వచ్చింది.. ఈ చిత్రానికి ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ అన్బరిన్ (అన్బుమణి, అరివుమణి) దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని కమల్‌హాసన్ తెలిపారు.. ఇద్దరు ప్రతిభావంతులు, వారి కొత్త అవతార్‌లో కెహెచ్ 237 దర్శకులుగా చేరటం గర్వంగా ఉందన్నారు.. మాస్టర్స్ అన్బరివ్.. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌కు తిరిగి స్వాగతం అని ట్వీట్ చేశారు.. కమల్‌హాసన్ ఆర్ మహేంద్రన్ తమ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.







## అభిషేక్ అగర్వాల్‌కు అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ ఆహ్వానం

అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాత అభిషేక్ అగర్వాల్ గురించి పరిచయం అక్కర్లేదు.. ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 వంటి పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన అభిషేక్ అగర్వాల్ పాన్‌ఇండియా స్థాయిలో రూపొందించబడే కొన్ని ఎక్సయిటింగ్ ప్రాజెక్టులను లైన్ అప్‌లో ఉంచారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందుకున్నారు.. ఈ మహత్తర



కార్యక్రమానికి ఆహ్వానించబడినవారిలో మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్, రెబల్‌స్టార్ ప్రభాస్ వంటి వారు ఉన్నారు.. ఈ ఆహ్వానం అందుకోవటం గౌరవంగా ఉందని పేర్కొన్నారు.. అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించటం గౌరవంగా భావిస్తున్నానని తెలి పారు.. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రానికి వెళ్లి చరిత్రను తిలకించటం గొప్ప భాగ్యమని, నా జీవితం భగవాన్ శ్రీరామునిచే ఆశీర్వదించబడిందని, మర్యాద పురుషోత్తముని అపూర్వ ఘట్టాన్ని చూసే అవకా శాన్ని నాకు కల్పించింది. అంటూ ఆయన ట్వీట్ చేశారు.. ఇది ప్రతి హిందువు , భారతీయుడు గర్వించదగ్గ సందర్భమని అన్నారు. అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జనవరి 22న జరగనుంది.

## కెప్టెన్ మిల్లర్ రిలీజ్ డేట్



నేషనల్ అవార్డు విన్నింగ్ సూపర్‌స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ఫిల్మ్ కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మారేశ్వరన్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం తెలుగు వెర్షన్ మినహా అన్ని భాషల్లో ఈ విడుదల కానుంది... ఈసినిమా తెలుగు హక్కు లను కొనుగోలు చేసిన ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి , సురేష్ ప్రొడక్షన్స్ జనవరి 25న తెలుగు రాష్ట్రాల్లో కెప్టన్ మిల్లర్‌ను విడుదల చేయను న్నట్టు అనౌన్స్‌చేశారు.. అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో ఈచిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. తాజాగా విడుదలైన ట్రైలర్ అంచనాలను పెంచే సింది... ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. సురేష్ ప్రొడక్షన్స్ మద్దతుతో కెప్టెన్ మిల్లర్ తెలుగు రాష్ట్రాల్లో భారీస్థాయిలో విడుదల కానుంది.. ెటిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఈసినిమా మొదటి రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఈసినిమా ట్రైలర్, టీజర్ సంచలనం సృష్టిం చాయి.. జి.శరవణన్, సాయి సిద్ధార్థ్‌లు సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. సందీప్ కిషన్, డాక్టర్ శివరాజ్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

## తెలుగు ఫిల్మ్‌ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఖండన

మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్‌ఎల్‌పి హనుమాన్ సినిమా జనవరి 12న నుంచి ప్రదర్శన కోసం తెలంగాణలోని కొన్ని థియేటర్లు వారితో అగ్రిమెంట్ చేయటం జరిగిందని, కానీ ఆ థియేటర్లవారు ఈ అగ్రిమెంట్‌ను బేఖాతరు చేస్తూ నైజాం ఏరియా థియేటర్లలో ఈసినిమా ప్రదర్శనచేయలేదని తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్, గౌరవకార్యదర్శి వైవిఎస్ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిషయమై మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్, నిర్మాత నిరంజన్‌రెడ్డిగార్లు ఫిర్యాదు చేయటమైందన్నారు. థియేటర్లు అగ్రిమెంట్ ప్రకారం హనుమాన్ సినిమా ప్రదర్శన చేయకవపోవటం వలన డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు అపార నష్టం జరిగిందని, కాబట్టి ఈ థియేటర్లు వెంటనే హనుమాన్ సినిమా ప్రదర్శనున ప్రారంభించటంతో పాటు ఇప్పటి వరకు జరిగిన నష్టం భరించాలని పేర్కొన్నారు. థియేటర్ల వారి ఇలాంటి చర్యల వల్ల తెలుగు సినిమా పరిశ్రమ మనుగడకే ప్రమాదమన్నారు హనుమాన్ సినిమాకు న్యాయంచేయాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కోరుతుందన్నారు.



## 'నా సామిరంగ' నుంచి 'సీసా మూత ఇప్పు' సాంగ్ రిలీజ్

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో బజ్‌ను క్రియేట్ చేసింది.. పోస్టర్లు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది... ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించిన పాటలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి... తాజాగా మేకర్స్ ఈచిత్రం నుంచి సీసా మూత ఇప్పు.. పాటను విడుదల చేశారు. కీరవాణి ఈ పాటను ఫుల్ ట్యాపింగ్ నెంబర్‌గా కంపోజ్‌చేశారు. ఆస్కార్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందించారు.. మల్లికార్జున , రేవంత్, సాయిచరణ్, లోకేష్, హైమత్, అరుణ్ కౌండియో ఈపాటను చాలా హుషారుగా ఆలపించారు.. ఈపాటలో నాగార్జున డ్యాన్స్ మూమెంట్స్ మాస్‌ను కట్టిపడేస్తున్నాయి.. నాగార్జునతో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ కలిసి డ్యాన్స్ చేయటం ప్రేక్షకులకు కనులపండువగా ఉంది.. ఈపాటకు థియేటర్లు దద్దరిల్లిపోవటం ఖాయం అని అంటున్నారు.. మంచి ప్రేమకథ, స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్ కూడిన నా సామిరంగ సంక్రాంతికి రాబోతోంది... ఈచిత్రంలో నాగార్జున సరసన ఆశికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించింది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పతాకంపై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. ప్రసన్నకుమార్ బెజవాడ కథ, మాటలు అందించారు.. ఈచిత్రం జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

## నా కెరీర్‌లో బెంచ్ మార్క్ చిత్రం

**క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హను-మాన్... యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది... ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అద్భుతంగా అలరించి ఎపిక్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. ఈనేపథ్యంలో హీరో తేజ సజ్జ మీడియాతో మాట్లాడారు.**

**హను-మాన్ ఇంత గొప్ప విజయం అందుకోవటం ఎలా అన్పిస్తోంది?**
చాలా ఆనందంగా ఉంది.. అన్నిచోట్ల నుంచి మంచి స ్పందన వస్తోంది.. ప్రేక్షకులంతా చాలా గొప్పగా ఆదరిస్తునానరు.. బయట భాషల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంది... నేనెవరో తెలుగు ప్రేక్షకులకు పరచియం ఉంది. కానీ ఇతర భాషల వారికి నేనెవరో కూడ తెలియదు.. ఇలాంటి వారి నుంచి వస్తున్న గొప్ప స్పందన చాలా సంతోషాన్ని ఇస్తోంది.. ఇంత ఎక్స్‌ట్రార్డినరీ ఓపెనింగ్స్ నెంబర్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది... హనుమాన్ నా కెరీర్‌లో బెంచ్ మార్క్ చిత్రంగా నిలిచిపోతుంది.. ఈ విజయం ప్రేక్షకులందరిది.. అందరూ గొప్పగా ఆదరించారు.. మంచి సినిమా వస్తే ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారనటానికి హనుమాన్ నిదర్శనం.. ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు.. ఏదో ఒక దైవశక్తి మనల్ని నడుపుతుందని బలంగా నమ్ముతున్నాను.



**హను-మాన్ విడుదలకు ముందు కాస్త ఒత్తిడి వాతావరణం కన్పించింది కదా? అపుడు మీ ఆలోచనలు ఎలా ఉండేవి?**
చివరి పది రోజులుగా అసలు ఒత్తిడి తీసుకోలేదు.. ప్రతిది అనుకున్నట్టుగా జరుగుతుందని నమ్మకం పెట్టు కున్నాం.. ఇపుడు థియేటర్స్ ప్రతి ఆటకు పెరుగుతున్నాయి.. ఇది తప్పకుండా నాలుగు వారాలకు పైగా రన్ ఉండేది చిత్రమని ముందే బలంగా నమ్మాం.. ఈ వారం చూడనివారు మరోవారం కచ్చితంగా చూస్తారని భావిస్తున్నాం.

**నిర్మాత కె.నిరంజన్‌రెడ్డి గారి గురించి?**
మా నిర్మాత నిరంజన్‌రెడ్డిగారు మాపై చాలా నమ్మకం ఉంచారు.. దర్శకుడు, నిర్మాత నమ్మకం చూసి నేను మరో చిత్ర కమిట్ అవ్వలేదు.. ఈ మధ్యలో ఏదైనా చిత్రం చేస్తే దాని ప్రభావం ఎంతో కొంత హనుమాన్‌పై పడే అవకాశం ఉంది.. అలాంటి అవకాశం లేకుండా బలంగా నమ్మి హనుమాన్ చేశాను.. ప్రేక్షకులతో కలిసి ప్రీమియర్స్ చూశాను.. వారి అద్భుతమైన స్పందన చూసి నా బరువంతా దిగిపోయినట్టు అన్పించింది.. విజయాన్ని ఆస్వాదిస్తూనే సినిమాను ఇంకా ఎక్కువ మంది ఆడియెన్స్‌కు చేరువ చేయటానికి గురించి ఆలోచిస్తున్నాం.. బెంగళూరు, చెన్నై, ముంబై వెళ్తున్నాం.. యుఎస్ వెళ్లే ఆలోచన కూడ ఉంది.

**షూటింగ్ సమయంలో మీరు మంచి ఇన్‌పుట్స్ ఇచ్చారని దర్శకుడు ప్రశాంత్‌వర్మచెప్పారు?**
ఒక నటుడిగా లొకేషన్‌లో నాకు ఏదైనా చెప్పాలనిపిస్తే మొహమాటం లేకుండా చెబుతాను.. నాకు అన్పించిందంటే ప్రేక్షకుడికి కూడ అన్పించే అవకాశం ఉంది కదా.. దర్శకుడు ప్రశాంత్‌వర్మగారు ఇన్‌పుట్ ఎవరు చెప్పినా వింటారు. అది ఆయన గొప్పతనం.. అంతిమంగా సినిమా అద్భుతంగా రావటమే అందరి లక్ష్యం.. హనుమాన్‌కి అందరం ఒక టీం వర్క్‌గా పనిచేశాం.

**హనుమాన్ లో బ్రదర్ సిస్టర్ ఎమోషన్ బాగా పండింది... వరలక్ష్మీశరత్‌కుమార్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**
వరలక్ష్మీశరత్‌కుమార్‌గారు గ్రేట్ యాక్టర్, పెద్ద యాక్టర్‌తో వర్క్‌చేస్తున్నపుడు నేర్చుకునే అవకాశం ఉంటుంది.. పరస్పర సహకారంతోనే సన్నివేశాలన్నీ చక్కగా వచ్చాయి.

**ఇందులో హనుమాన్ విగ్రహం చూసినపుడల్లా చాలా దివ్యమైన అనుభూతి కలిగింది.. అది చేయటానికి ఎన్నిరోజులు పట్టింది?**
ఆ ఒక్కషాట్ కోసం ఆరునెలలు పట్టింది.

**హనుమాన్‌గా చిరంజీవిగారు కన్పిస్తారేమో అని చాలా మంది భావించారు? మీరు సంప్రదించారా?**
చిరంజీవిగారికి హనుమాన్ ప్రాజెక్టు గురించి తెలుసు.. మా ఉద్దేశ్యం కూడ చిరంజీవిగారికి తెలుసు.. (నవ్వుతూ), హనుమాన్ విషయంలో చిరంజీవిగారు చాలా ఆనందంగా ఉన్నారు. 12వ తేదీన కంగ్రాట్స్‌మై బాయ్ సో ప్రౌడ్ ఆఫ్‌యు..అని అభినందనలు తెలుపుతూ నాకు మెసేజ్ పెట్టారు.

**హరిగౌర నేపథ్య సంగీతానికి మంచి స్పందన వస్తోంది. థియేటర్‌లో చూసినపుడు ఏమన్పించింది?**
ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ అండి.. కొన్ని సీన్స్ చూస్తూ డివైన్ ట్రాన్స్‌లోకి వెళ్తున్నారు ఆడియెన్స్.. హనుమాన్ సినిమా మేం చేశామని అనుకోవటం లేదు. హనుమాన్ మాకు జరిగింది .

**ఈచిత్రం జర్నీలో మీరు నేర్చుకున్నది ఏంటి?**
ఓపికగా ఉండటం నేర్చుకున్నాను.. (నవ్వుతూ)

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్టులు?**
ఒక సినిమా షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాం. త్వరలో అనౌన్స్‌చేస్తాం.